# సర్కార్ బడులకు ఇసిఐఎల్ చేయూత




**విద్యాబోధనలో ఉపాధ్యాయుల అలసత్వం తగదు : ఎమ్మెల్యే**

**కంప్యూటర్ విద్యావ్యాప్తికి ఇసిఐఎల్ కృషి భేష్ : ఎమ్మెల్సీ**

**లాభాల్లో 2 శాతంతో ప్రైవేటు పాఠశాలల అభివృద్ధి : ఇసిఐఎల్ సిఎండి**

కాప్రా (వివి) : ప్రభుత్వ పాఠశాలల్లో 95 శాతం మేరకు ఉత్తీర్ణతాశాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరముందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన చేయాలని ఉప్పల్ శాసనసభ్యులు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. గురువారం సామాజిక సేవా బాధ్యత (సిఎస్ఆర్) కింద ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) కాప్రాలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో రూ.13 లక్షలతో టాయిలెట్‌ల ఆధునీకరణ, ప్రహరీగోడ, బహుళార్థక హాలు, కంప్యూటర్ ల్యాబ్, తదితర వసతులను కల్పిం చింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కాటుపల్లి జనా ర్థన్‌రెడ్డి, కార్పొరేటర్ కొత్త రామారావు, ఇసిఐఎల్ సిఎండి పి.సుధాకర్‌లతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా బోధనలో ఉపాధ్యాయులు అలసత్వాన్ని వీడాలని, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని అన్నారు. ప్రతి విద్యార్థిని ప్రత్యేకంగా కౌన్సెలింగ్ చేసి ప్రతిభను మెరుగుపర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆటల పోటీలు, క్రీడల్లో వారు రాణించేందుకు పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణకు కేంద్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి రూ.53 లక్షలు కేటాయించిందని అన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ బావుంటే భావితరాలకు దోహదపడుతుందని, వారి అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి జరుగుతుందని అన్నారు. మంచి సంకల్పంతో ఇసిఐఎల్ సంస్థ చేస్తున్న కృషిని విద్యార్థులు సద్వినియో గపర్చుకోవాలని సూచించారు. కార్పొరేట్ ఉద్యోగాలకు పోటీ పడేలా స్థాయికి విద్యార్థులు తమ ప్రతిభను మెరుగుపర్చుకోవాలని అన్నారు. ఇసిఐఎల్ సిఎండి సుధాకర్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో రూ.163.92 లక్షలు ఖర్చు పెట్టి మౌలిక వసతులు కల్పించాలని, రానున్న ఆర్థిక సంవత్సరంలో రూ.3.60 కోట్ల వ్యయంతో పనులు చేపడతామన్నారు. సంస్థకు వచ్చే లాభాల్లో రెండు శాతం నిధులను పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ఖర్చు చేస్తామన్నారు. ఇప్పటి వరకు 17 ప్రభుత్వ పాఠశాలల్లో వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టామని చెప్పారు. ఇసిఐఎల్ డైరెక్టర్స్ కిశోర్ రుంగ్టా, విఎస్‌బి బాబు, జిల్లా విద్యాశాఖాధికారి రమేష్, మండల విద్యాశాఖాధికారి శ్రీశైలంలు ప్రసంగించారు. పీఆర్వో వై.లక్ష్మీనారాయణ, ఇసి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.రాజేశ్వరరావు, బిజెపి నాయకులు కాపర్తి మోహన్‌కృష్ణ, కాసుల సురేందర్‌గౌడ్, కెకెబిఎ శర్మ, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

Visalandhra

डेली हिन्दी मिलाप, हैदराबाद, शुक्रवार, 7 नवंबर 2014

# ईसीआईएल ने शौचालय एवं कम्प्यूटर लैब उपलब्ध कराया

**हैदराबाद, 6 नवंबर-(मिलाप ब्यूरो)**



भारत सरकार का उपक्रम, परमाणु ऊर्जा विभाग के अंतर्गत आने वाले इलेक्ट्रॉनिक्स कॉर्पोरेशन ऑफ इंडिया लिमिटेड (ईसीआईएल) ने सामाजिक दायित्व के तहत विद्यालयों को शौचालय एवं कम्प्यूटर लैब भेंट किया। ईसीआईएल द्वारा विद्यालयों में मूल-भूत सुविधाओं के विकास के लिए निकट के 17 विद्यालयों को गोद लिया गया। इसके तहत कापरा ज़िला परिषद उच्च विद्यालय में 13 लाख रुपये की लागत से कम्प्यूटर लैब का पुनर्निर्माण एवं बालक-बालिकाओं के लिए अलग-अलग शौचालयों का निर्माण किया गया। साथ ही एल्लारेड्डीगुड़ा के मंडल परिषद के प्राथमिक विद्यालय में 7.50 लाख रुपये की लागत से बहुद्देशीय कक्ष, सम्प एवं शौचालय का निर्माण भी किया गया। इस अवसर पर ईसीआईएल के अध्यक्ष एवं प्रबंध-निदेशक पी. सुधाकर, वित्त निदेशक किशोर रूंगटा, कार्मिक निदेशक वी.एस.बी. बाबू, मुख्य अतिथि के रूप में उप्पल क्षेत्र के विधायक एन.वी.एस.एस. प्रभाकर, विधानसभा परिषद के सदस्य के. जनार्दन रेड्डी, जीएचएमसी कापरा विभाग के पार्षद के. रामाराव, डीईओ रमेश, एमईओ रामप्रसाद व अन्य उपस्थित थे।

The Hindi Milap

# ECIL discharges social responsibility

## *Adopts 17 govt schools, imparts computer education, provides infrastructure facilities, sets up toilet blocks for boys & girls*

OUR BUREAU

Electronics Corporation of India Limited (ECIL) undertook the bettering of infrastructure and computer education in government schools as the main activities under CSR.

ECIL adopted 17 government schools in the surrounding areas and constructed several class rooms, multi-purpose halls, computer labs, toilets and supplied large number of dual desks and benches in the schools in the last three years. The company spent Rs 163.92 lakh during 2013-14 and has allocated funds of Rs 360.35 lakh for 2014-15 towards CSR and sustainability initiatives for which the activities are in progress.

The company constructed separate toilet blocks for boys and girls, a computer lab and other civil works at Zilla Parishad High School, Kapra, at an expenditure of around Rs 13 lakh, and, also, in Mandal Parishad Primary School, Yellareddyguda, at a cost of around Rs 7.5 lakh.

At a function held at schools on Thursday, P Sudhakar, C&MD, ECIL, inaugurated and handed over the above facilities to the respective school managements in the presence of the chief guest, Uppal MLA NVSS Prabhakar; MLC K Janardhan Reddy; director (finance) Kishor Rungta; director (personnel) VSB Babu; GHMC corporator (Kapra division) K Rama Rao and others.

**The company constructed separate toilet blocks for boys and girls, a computer lab and other civil works at Zilla Parishad High School, Kapra, at an expenditure of around Rs 13 lakh, and, also, in Mandal Parishad Primary School, Yellareddyguda, at a cost of around Rs 7.5 lakh.**

NVSS Prabhakar appreciated the CSR activities of ECIL, particularly that of computer education. He said, "Students in government schools have a lot of potential. With proper infrastructure and teaching, they would fare equally well with students of Corporate Schools. They also should participate in cultural and sports activities."

He advised teachers to explore various methods to improve the attendance and success of the students.




*C&MD of ECIL, P Sudhakar, inaugurating the computer lab at ZPHS Kapra on Thursday*

# విద్యాభివృద్ధికి ఈసీఐఎల్ కృషి ప్రశంసనీయం: ఎమ్మెల్యే

ANDHRA JYOTHI DT: 07-11-2014




సమావేశంలో మాట్లాడుతున్న ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్, పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి తదితరులు

కాప్రా: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధి కోసం ఈసీఐఎల్ సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఈసీఐఎల్ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ స్కీం కింద కాప్రా జెడ్పీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను, టాయిలెట్స్ బ్లాక్‌ను, ఎల్లారెడ్డిగూడ ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన మల్టీపర్పస్ హాల్‌ను గురువారం ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్, ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డిలతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈసీఐఎల్ సంస్థ ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసుకొని వాటిలో మౌలిక వసతులను కల్పించడం అభినందనీయమన్నారు. ఈసీఐఎల్ కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత, హాజరు శాతం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ పాటిస్తూ పట్టుదలతో చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకోవాలన్నారు. విద్యాభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గానికి రూ. 58 లక్షలు మంజూరు చేసిందని ఆయన వెల్లడించారు. ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ, ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి ఎమ్మెల్సీనయ్యానన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ఈసీఐఎల్ సంస్థ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈసీఐఎల్ సంస్థ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఇసీఐఎల్ సీఎండీ సుధాకర్ మాట్లాడుతూ, సీఎస్ఆర్ స్కీం కింద ఇప్పటి వరకు 17 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు. కంప్యూటర్ ల్యాబ్‌లు, అదనపు తరగతి గదులు, టాయ్‌లెట్లు, ఫర్నీచర్ తదితర వాటిని ఏర్పాటు చేశామని, ఇందుకోసం రూ. కోటి 63 లక్షలు ఖర్చు చేశామని ఆయన వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 3.5 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తాము కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, అప్పుడే తాము చేపట్టిన ఈ కార్యక్రమానికి సార్థకత చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరిచి విద్యాప్రమాణాలను పెంపొందించడమే తమ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్త రామారావు, ఈసీఐఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ కిశోర్, పర్సనల్ డైరెక్టర్ వీఎస్‌బీ బాబు, డీజీఎం, పీఆర్‌వో వై. లక్ష్మీనారాయణ, డీఈవో రమేష్, ఎంఈవో రాంప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

Andhra Jyothi

THE TIMES OF INDIA, HYDERABAD
TUESDAY, NOVEMBER 11, 2014

## Civic CSR

Electronics Corporation of India Limited (ECIL) has selected upgrading the physical infrastructure and computer education in government schools as it's main activity under it's CSR. It has adopted 17 government




schools in its surrounding areas in the last three years. Till the year 2013-14, the company has spent an amount of ₹. 163.92 lakhs and for the year 2014-15 it has a fund of ₹. 360.35 lakh. It recently constructed separate toilet blocks for boys and girls, renovated computer lab at Zilla Parishad High School, Kapra and built facilities for in Mandal Parishad Primary School, Yellareddyguda. P Sudhakar, C&MD, ECIL inaugurated and handed over the above facilities to the respective school managements.